వనితాలోకం :

# వంకరగీతలు

కందుకూరి లింగరాజు

స్వతస్సిద్ధంగా కాస్త తబేలి నడకల్లో నడిచే ఆవిడ, ఈమధ్య ఈ విషయం తొందరయ్యేదాకా వంట పూర్తి చేసెయ్యడం కాస్త ఆశ్చర్యం కల్గించింది. ఈ చురుకుతనం అంతా ఇదివరకు ఏమయ్యింది అనుకున్నాడు. ఆరోజుల్లో ఆఫీసు చేరేసరికి, పాడు గిన్నెల్లో రోజూ ఎర్రసిరా ఇంటూమార్కులు ఉండడం అలవాటే ఇప్పుడు ఇంక అవి వుండవన్నట్లు సంతోషపడాడు పరశురామయ్య. దాని వెంట – 'ఏమిటీకథా' అని ఆలోచనలో పడ్డాడు.

శుక్రవారం నాడు మధ్యాహ్నం ఒంటిగంటకే వచ్చేసేడు. వచ్చేసరికి ఇల్లు తాళం వేసివుంది. ప్రక్కవాళ్ళని అడిగితే "రోజూ వెళ్తూనే వున్నారండి, మూడుకో, నాలుక్కో ఇంటికి వస్తారండి" అన్నారు.

ఇది మరీ ఆశ్చర్యం కల్గించింది. ఏ పరమపద సోపానపటమో లేకపోతే పచ్చీసో ఆడ్డానికి వాళ్ళ మంగమ్మగార్ల ఇంటికో, లేక సుబ్బమ్మగారింటికో వెళ్ళివుంటుందనుకుని బజారున పడాడు.

తిరిగి వచ్చేసరికి ఇంట్లో వంటపని హడావిడిలో మునిగిపోయింది ఆవిడ. చెప్పనూ లేదు, తను అడగనూ లేదు. అల్లాగే వుండిపోయింది అసలువిషయం. పిన్నవాటిల్లో రోజూ లలిత, లక్ష్మి, ఈవిడ ముగ్గురూ వెళ్తున్నారని తెలిసింది. ఎందుకు? ఎక్కడికి? ఏం చేస్తున్నారన్నదిమాత్రం తలపగలకొట్టుకున్నా, దారికి చేరటం లేదు.

టైముకు సరిగ్గా వచ్చేస్తున్నాడే అని చెప్పరాని మాటల క్రింద, మాచే కళ్ళజోడు ఆఫీసరు చూపులతో త్రిప్పింతేడు, నూటఏభైరూపాయల ప్రభుత్వసేవకుడు పరశురామయ్య.

ఆ పదో తారీఖుకు కాబోలు లెఖ్ఖలు జమా, ఖర్చూ చూస్తుంటే, పరశురామయ్యకి కొత్తపద్దులు కన్పించేయి. గజం గుడ్డలు మూడు, గజన్నరవి రెండు, రెండు కుట్టుసూదులు, రెండు పూలుపల్లెలు, ఒకనాడా ప్రేము, పన్నెండు రంగుదారాలు, రెండు దస్తాల కాగితాలు, దళసరి కాగితాలు ఆరు వరకే తొమ్మిది రూపాయల పధ్నాలుగు అణాల మూడుకానులు. ఇవన్నీ ఎందుకో అర్థం అవలేదు. అయినా ఆవిడకు కేటాయించిన ఖర్చుల మొత్తంలోనే వున్నాయనుకుని సంతోషపడ్డాడు.

కాని రెండురోజుల అవతల, ఆ నెలవారీ ఖర్చుల్లో ఆవిడ పద్మాపడింది. దింతో దిక్కులు తెలిసేయి కావు

అనుకుదామన్నంత ఉద్రేకం కల్గింది కాని అభిజాత్యం వెనక్కు తీసేసింది. అడగనేలేదు.

అసాయంత్రం మొహం ఎక్కుతుండగానే "ఈబజారు గాంగా చిన్నదండీ! ఎంతవెతికినా ఒక్క ఎరుకూ బాగోలేదు" అంది.

"ఏం?"

"ముత్యపు చిప్పలబొత్తములు దొరుకుతాయేమో అని అన్నికొట్లు తిరిగేం. ఒక్కదాంట్లోనూ కూడా దొరకలేదు. మీరు పెద్ద బజారుకు వళితే తెచ్చిపెట్టండీ." అంది.

ఒక్కసారి ఈ ముత్యపుచిప్పల బొత్తాములు అడగడం, తను సొంతాళ్ళనుండి చొక్కాకి బొత్తాములు కుట్టమని చెప్తున్నదానికి కాబోలు అనుకున్నాడు. ఇక కుట్టుతుంది మనం తెచ్చుకోనక్కరలేదు అనుకుని "అల్లాగే" అన్నాడు.

"మూడు డజన్లు తీసుకురండి" అంది. ఒక్కసారిగా మూడుడజన్లా! — అర్థం కాలేదు.

రిపేరు చెయ్యేవరకూ సరిపడతాయని కాబోలు అనుకుని నవ్వుకున్నాడు. తర్వాత ఏదో కబురు చెప్పింది. ఖండువా వేసుకుని మెల్లిగా దిగుతున్నాడు.

"మీ టైలరు దారిలోనే కాదండీ. సెల్కూలి, లినన్వి అన్ని రంగుల్లో గుడ్డముక్కలు అడిగి తీసుకురండి మర్చిపోకండేం'.

పిచ్చివాళ్ళు చూస్తారేమో అన్న భావంతో తలూపి బయటపడ్డాడు. చంటిపిల్లలైనా లేరు చిలకలు కుట్టడానికి, ఇవన్నీ ఎందుకో అనుకున్నాడు.

అయినా ఆసాయంత్రం పెద్దబజారుకు వెళ్ళి అన్నీ పట్టుకొని వచ్చేడు.

* * *

ఆమర్నాడు ఆఫీసుకు వెళ్ళబోతూ చూస్తే చేతికప్పులకు బొత్తాములు లేకుండానే ఉండిపోయేయి. కొంచెం చిరాకు కలిగింది.

గబగబ ఆవిడ వస్తూనే "మర్చిపోయేను. ఆధారంమీద మీ అతికం కావాలండీ"

"ఏ ధారంమీద"

"ఏనాన్నాళ్లు దరఖాస్తు ఫారం"


"స్కూలుకా?"

"అవునండీ! మీకు తెలియదూ? వృత్తివిద్యా ఉన్నతి పాఠశాల పెట్టేరని? అందులో స్త్రీలందరికీ అన్నివిద్యలూ చెప్తారు."

"అంటే?"

"కుట్టుపని, రంగులు అద్దకం, సంచులల్లడం, తోలుపని, ఎంబ్రాయిడరీ, బట్టలు ఉతకటం, నేత, బొమ్మలు చెయ్యడం, పువ్వులుకట్టడం, వంటవండటం. అన్నీను. అందులో నేను, ఇంకా చాలామంది ఉన్నాం.."

ఒక్కసారి తెల్లబోయేడు.



“నాకు చెప్పరాదం...”

“ఇన్నాళ్ళనుండీ తెచ్చిన సరుకులన్నీ కొనికనుకున్నారు. అక్కడకొవలసి...ఆ స్కూల్లో మాకు జీతం లేదుటండీ?”

జీతం లేకపోతేఏం ? చక్రవడ్డీ తో బిల్లులు పడుతున్నాయిగా అందామను కున్నాడు.

“వాళ్ళసామానులిస్తే కట్టినవి అన్నీ వాళ్ళే తీసుకుంటారు కనుక మనమే కొను క్కువెళితే మంచిది కాదండీ?” తర్క శాస్త్రం.


ఘోరము చదువుతూ వుండిపోయేడు.

“మేం ఎప్పుడువెళ్ళినా ఖర్చాలేదు. మాకు ఎంతడిన్నా లేదు”

“ఆఫ్సర్ని దగ్గర ఏం వ్రాయాలి...”

“నే వ్రాసుకుంటాలెండి..”

సంతకం చేసి సెకి లెక్కేడు. ఆరునెలల కోర్సు అందులో ఉత్తీర్ణురాలైతే, పట్టు



ఇండియాలో తయారుచేయబడినది

# ★ వంకరగీతలు ★

పని, రంగువెయ్యడం, పువ్వులుకట్టడం... ఇన్ని పనుల్లో ఆరితేరిపోతుందన్నమాట తినకం'టె ఎన్నోవిషయాల్లో సర్టిఫికెట్ పొందుతుంది తనుమాత్రం ఈ గాడిద చాకిరీ, అర్ధరాత్రిళ్ళల్లో పిలుపులు, ఆఫీసర్ల సతాయింపులు, ప్రజల అర్ధాకలి... తనకు కడుపునిండని జీవితం; అశాంతి ఇవన్నీ కూడా, కొంచెంమర్చిపోకల్గుతానేమో అనుకున్నాడు వాళ్ళ స్వాతంత్ర్యంలోని ఉన్నతిఈర్ష్య తెప్పించింది

ఆరోజుల్లో ఓ అలమారు అంతా ఖాళీ చేసేను-ఆవిడ సామానులు పెట్టుకోవడానికి. ట్రంకుపెట్టెలమీద, పెట్టెలు పెరిగిపోయేయి. ఓ అంతస్తులో గుడ్డపేలికలు రెండోదాల్లో, దారాలు, మూడోదాల్లో పుస్తకాలు పెద్దవీ, చిన్నవి, ఆల్బంలాంటివి, స్కేలు రబ్బరు, టేపు, పెన్సిల్స్, కత్తెర్లు ఎన్నో నిండిపోయేయి

ఇంట్లో చాకిరి, పైగా స్కూల్లో చదువు తోటి ఎంత నలిగిపోతోందో అని జాలి కల్గింది 'పోనీ ప్రొద్దుటకు, రాత్రికి ఒక్కసారే వండెయ్య' అని చెపుదామనుకున్నాడు ఓ కుర్రాణ్ణి పెట్టుకుందామా అనుకున్నాడు ఎన్నో...అవన్నీ నూట ఏభైరూపాయల బడ్జెటు దాటకుండా ఉండవన్నట్లు కన్పించేయి

తను గుమాస్తాలో ఎందుకు చేరేనా అని తిట్టుకున్నాడు.

యథాలాపంగా అవ్వాళ పుస్తకాలు తెరిచేను. అందులో ఏమేమో బొమ్మలు ఉన్నాయి

ఇంకోదాల్లో కత్తిరించిన అట్టముక్కలున్నాయి ; అర్థంకాకుండా

మరోదాల్లో, గుడ్డపేలికలు అతికించి ఉన్నాయి. వాట్లక్రింద, క్రాస్‌కుట్టు స్కాలింగ్, ట్రయాంగ్యులర్ అతుకుడు స్క్వేర్ అతుకు, రఫ్‌తియడం, దాంతర్వాత ఒకచిల్లు బొత్తాము కుట్టడం, రెండు చిల్లులది, నాలుగు చిల్లులది, షర్ట్‌వాణీ హుక్ కుట్టడం, టిప్పు బొత్తాములు, పంట్లాంబొత్తములు, కాజాలుతియ్యడం ఇవన్నీ ఎల్లాకుడుతారు, వాట్లతో దస్తాకాగితాల పుస్తకం నిండిపోయింది

అవన్నీ మాస్తుంటే తను బి ఏ లో ఇన్నిరకాలపేర్లు విన్నానా అన్న అనుమానం వచ్చింది

పై అంతస్థులో, మూడువేళ్ళ పిల్లలకి సరిపోయే చెడ్డీ, గౌణం, ఫ్రాకు కనబడ్డాయి ఓపక్కగా జేబురుమాళ్లకుఅంచులు కుట్టడం ఉంది

ఇన్నాళ్ళనుండీ ఖర్చుమాచుకున్నాడు కలవైదాటింది ఈ చూచినవన్నీ సింహావలోకనం చేస్తే, నిత్యావసరాలు, సంసారానికి అదుపు నే పనులు ఒక్కటి కల్పించలేదు మొట్టమొదటనే ఇవన్నీ చెప్పాలి కాబోలు అనుకుని అనునయం చేసుకున్నాడు

ఈ అనునయంలోనే, తనచొక్కాకి ఉత్తరకుట్టు వేసుకుని, ముత్యపుబొత్తము కుట్టుకున్నాడు.

* * *

ఆరోజు ఆఫీసునుండి ఇంటికివచ్చేసరికి, లక్ష్మి, లలిత, ఆవిడ పెంకులు ఎగిరిపోయేటట్లు, తర్జనభర్జనల్లో పడిపోయేరు

"వెధవముక్కలు .. ఆసవర్ మంచిది కాదండీ"

"అదొక్కటే ఏమిటి, తక్కినవాళ్లకు మనం అంటేనేకోపం ఒక్కటి సరిగ్గా చెపుతున్నారా"

"వాళ్లవాళ్లకైతే కూర్చోపెట్టి మంచిగా చెపుతారు,..."

"ఆమేస్టరు మనకి అన్యాయం చెయ్యాలనేకాదండి సోడా ఎక్కువవేసి, మళ్ళీ సున్నంపోసింది..."

"లేకపోతే ఆ లివన్ నూటు, అల్లా తగలకపోవును.... ."

ఒక్కసారి పరసురామయ్యకు గుండెలు ఆగిపోయేయి తనదేనా? రెండునెలలక్రితం కుట్టించుకున్నది కాదుకదా !

"మనల్ని మాంసం వండమంటుంది చూచేరా ఆతురకది..."

"పైగా అర్ధశేరుమాంసం కొని తీసుకురావాలిట".

"పోనీ సదరో... దానికి క్రొత్తగా బదలీ అయ్యిందట స్కూల్లో పిల్లల్ని ఎక్కువ మందిని చేర్పించాలని, మనల్ని ఎనిమిదోక్లాసులో చేరమంటుందేమిటండీ".

"నేను ఇంటర్మీడియట్ ప్యాస్ అయ్యేవన్నా...అంది లక్ష్మి

"నేను స్కూల్ ఫైనలు" లలితమ్మ

"నేనూఅంతే" ఆవిడ

"ఇల్లాఅయితే నా నెయ్యడం మంచిది"

ఇంటావిడ సమాధానం చెప్పలేదు వాళ్లు లేచెరు పరసురామయ్యని చూచేసరికి పారిపోయేరు

ఒక్కసారి ఇంటావిడ ముఖంలోకి చూచేడు. కళ్ళల్లో భయందొక్కుంది.

"నామాట పైకి తీస్తావా ?"

మొఖంమీద రక్తం పిడచకట్టింది తను పెట్టితీసి చూచేడు పంట్లాం ఒకాలుమీద అప్పడం అంతమేర కాలిపోయింది కోటుకు చేతులు దగ్గర ముందరభాగం లేనే లేదు. కళ్లమ్మట నీళ్ళు తిరిగేయి.

ఏమీ మాట్లాడకుండా బయటకు వెళ్ళిపోయేడు. ఆవిడ కళ్ళనీళ్ళు తుడుచుకోవడం చూచేడు

ఆరాత్రి ..

భోజనందగ్గర కూర్చున్నప్పుడే ఏదో పాడువాసన వేస్తున్నట్లు అనుమానంకలిగింది దొడ్డితలుపు వేసేడు; అయినావాసన మధ్యగదిలోంచి వస్తున్నట్లేవుంది.

"ఏమిటీవాసన ..."

ఆవిడ మాట్లాడలేదు

లేచి మధ్యగదిలోకి వెళ్లేడు మాసినబట్టల పెట్టె ప్రక్కగా బూజు మూసుకు కన్పించింది పైకి తీసేడు లాంతరుపెట్టి చూస్తే, తోలుముక్కలు నాని చచ్చిన కుక్కపిల్లలా ఉబ్బి, ముక్కలు కొరికేస్తున్నాయి. వాసన ఉగ్రపాలతో కెమ్మడం ప్రారంభించింది

"ఏమిటిదంతా ?"

"తోలుపని మాస్టరు తోళ్ళు మూడు రోజులు నానపెట్టాలి అంది "

వీధిలోకి విసరి వేసినప్పుడే, చచ్చేటు కక్కుకున్నాడు. ఆ రాత్రంతాకక్కులలో బాధపడ్డాడు ..

వృత్తి ఉన్నత విద్యాపాఠశాలల్లోని అక్షరాలన్నిసార్లు కక్కేడు ..

తను మొదట్లో అనుకున్నాడు మధ్యతరగతి కుటుంబాలకు సహాయకారిగా ఉంటాయి, ఈ పనులు అని కాని ఈ నాడు మాంసం వండాలి, బట్టలు తగలెయ్యాలి, తోళ్లునానపెట్టాలి, గోచిలు, గౌనులు కుట్టాలి, కాజాలు పెట్టాలి, గుండీలు కుట్టాలి.. ఇవేనా వృత్తులు నేర్పేది ..

కూర్చుని తను లెఖలు వేసుకుంటే తగులబడిన లివెన్‌సూటుతో సహా తొంభైరూపాయలు రెండునెలల చదువు ప్రభుత్వంతాలోచించిందా!

మర్నాడు ఇంటావిడ తాటేకెనపకలో పడిపోయింది.

ఆఫీసులో ఎర్రసిరా ఇంటూమార్కులు మళ్లీ కన్పించాయి

పెట్లో లివెన్ సూటు కన్పించలేదు. అల మార్లో, ముగ్గురు బిచ్చికత్తెల్లా పాటల్లో జోడులు కన్పించేయి

వృత్తివున్నత విద్యా పాఠశాలలు..

★


కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

రెండు భాగములు

ఒక్కొక్క భాగం

వెల రూ 3 8-0

పోస్టుఖర్చు ప్రత్యేకం